www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 20 నవంబర్ 2024
5
చిత్తూరు

వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

వైసీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని 49 కొత్తపల్లిమిట్ట దీపికా కళ్యాణ మండపం ఆవరణలో వైఎస్సార్‌సీపీ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి వైసిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశానికి బొడ్డిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి యోధుడు ఆయన కింద పనిచేస్తున్న మనం సైనికులమని, వైయస్ఆర్‌సీపీ పార్టీ రాబోయే ఎన్నికలలో గెలిపి లక్ష్యంగా ముందుకు వెళ్లాలనిని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం మండల నాయకులు ఈవి చందు రాజు, చిత్తూరు జిల్లా సమన్వయకర్త విజయనంద రెడ్డి మాట్లాడుతూ కరుణాకర్‌రెడ్డి కమ్యూనిస్టు భావాలకు దగ్గరగా ఉన్న వ్యక్తి అని అందుకే గొప్ప నాయకుడయ్యారని కొనియాడారు. మాజీ ఎంపి రెడ్డప్ప మాట్లాడుతూ మాజీ డిప్యూటి సిఎం నారాయణస్వామి గతలంలో ఎన్నడూ లేని విధంగా వైసిపి హయాంలో నిధులు తెప్పించిమరీ గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని కొనియాడారు. వైసిపికి జిడి నెల్లూరును కంచుకోటగా తయారు చేయాలన్నారు. కృపాలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణలేకుండా పోయిందని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు కావడంలేదని అన్నారు. సర్పంచ్ డివి డిల్లయ్య, మాజీ జెడ్పిటిసి శిరీషీ గురువారెడ్డి, మండల కన్వీనర్ మణి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి, వెదురుకుప్పం మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, పెనుమూరు మండలం పార్టీ అధ్యక్షులు విజయకుమార్, జడ్పిటిసి కుమార్, వైస్ ఎంపీపీ బట్టే సుబ్రమణ్యం పాల్గొన్నారు.

పరీక్షలు ఏ భాషలో రాసినా అనుమతించాలి

ప్రజాశక్తి-పుంగనూరు

ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఏ మాధ్యమంలో పరీక్షలు రాసినా పరిగణనలోకి తీసుకుని మార్కులు ఇవ్వాల్సిన అవసరం ఉందని జిల్లా యూటీఫ్ అకడమీక్ సెల్ వెంకటేశ్వర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. గత ప్రభుత్వం ఒకేసారి ఉన్నత పాఠశాలల్లోని అన్ని తరగతులకు సెంట్రల్ సిలబస్‌ను, ఆంగ్ల మాధ్యమంలో బోధనను ప్రారంభించారు. అప్పటి వరకు తెలుగు మాధ్యమంలో చదివి ఆంగ్ల మాధ్యమంకు మారిన విద్యార్థుల అభ్యసన స్థాయిలు చాలా తక్కువగా వుండటంతో ఖచ్చితంగా ఈ సారి ఫలితాలు చాలా తక్కువగా రావడం జరుగుతుంది అన్నారు. కాబట్టి ప్రస్తుతం జరగపోవు పదవ తరగతి పరీక్షలను తెలుగు మాధ్యమం నుంచి ఆంగ్ల మాధ్యమంకు వచ్చిన విద్యార్థులు మాధ్యమంతో సంబంధం లేకుండా ఏ మాధ్యమంలో (తెలుగు లేదా ఆంగ్లం) రాసినా మూల్యాంకనం చేయడానికి అవకాశం కల్పించాలి అన్నారు. గ్రేస్ మార్కులు ఐనా ఇవ్వాల్సిన అవసరం వున్నదని ప్రభుత్వానికి కోరారు.

హమాలీల కూలి రేట్లు పెంచాలి: ఎఐటియుసి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: సివిల్ సప్లై హమాలీల కూలి రేట్లు పెంచాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట సివిల్ సప్లై హమాలీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మురళి మాట్లాడుతూ గత సంవత్సరం సివిల్ సప్లై హమాలీలకు కూలి రేట్లపై చేసిన అగ్రిమెంట్‌ను ఏడాది అవుతున్నా ప్రస్తుత ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచకపోవడం దారుణంగా ఉందన్నారు. అలాగే 11నెలల అరియర్స్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హమాలీల సమస్యలపై బుధవారం చలో

కలెక్టరేట్ ఎదుట ధర్నా హమాలీలు

విజయవాడ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించకుంటే డిసెంబర్ నెల మొదటి వారం నుంచి సమ్మెకు పూనుకోనున్నట్లు హెచ్చరించారు.

మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి

- ట్రైనీ కలక్టర్ హిమ వంశీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ట్రైనీ కలెక్టర్ హిమ వంశీ అన్నారు. మంగళవారం మద్రాస్ ఇంజనీరింగ్ గ్రూప్ ఆఫ్ డిఫెన్సు వారు నిర్వహించిన ఇ-బైక్ ర్యాలీ, మాజీ సైనికుల సమస్యల పరిష్కార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రైనింగ్ కలెక్టర్ డి.హిమ వంశీ, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్ఆర్ రాజశేఖర్ రాజు పాల్గొన్నారు. 244వ బైయానియల్ రీజిమెంటల్ కమాండర్స్ కాన్ఫరెన్స్ వార్షికోత్సవం సందర్భంగా, మద్రాస్ ఇంజనీర్ గ్రూప్ బైక్ ర్యాలీ, మాజీ సైనికుల సమస్యల పరిష్కార కార్యక్రమం

చిత్తూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించారు. కార్యక్రమంలో కర్నల్ నోయెల్ వికాస్ మెనిస్, కమాండింగ్ ఆఫీసర్, మాజీ సైనికుడు కెప్టెన్ చొక్కలింగ, జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి రాఘవులు, సూపరింటెండెంట్ రజాక్ ఖాస్, సిబ్బంది, మాజీ సైనిక సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు.

వెల్‌డన్ జాబ్

- 26 మందికి కొలువులు

ప్రజాశక్తి-విజయపురం(నగరి): సీడాప్, డీఆర్‌డీఏ సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా జరిగింది. కన్వే జీనియస్, అల్‌సెట్ బిజినెస్ సొల్యూషన్స్, హెచ్‌డీబీ ఫైనాన్సియల్ సర్వీసెస్, ఐఐఎఫ్ఎల్ సంస్థల హెచ్ఆర్‌లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. జాబ్ మేళాలో 49మంది అభ్యర్థులు ఇంటర్వ్యూల్లో పాల్గొన గా 26మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర రాజు, అధికారులు చైతన్య, రసూల్, కోఆర్డినేటర్ అఫ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

'వడ్డెర భవనానికి స్థలాన్ని కేటాయించండి'

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాలో 50వేల వడ్డెర కుటుంబాలు ఉన్నాయని రెండు లక్షల 20వేల వడ్డెర ఓటర్లు ఉన్నట్లు వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవళ్ల మురళి తెలిపారు. జిల్లా కేంద్రమైన చిత్తూరులో వడ్డెర్ల కోసం కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడంతో పాటు స్వతంత్ర పోరాట యోధుడు వడ్డెర ఓబన్న విగ్రహ ఏర్పాటుకు జిల్లా కేంద్రంలో స్థలాన్ని కేటాయించాలని మంగళవారం వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రవీంద్ర రాజు, యువజన అధ్యక్షులు హరిబాబు, నాయకులు రుద్రయ్య, రవీంద్ర, ప్రకాష్, శివ, కుసుమ, సుమిత్రలు డిఆర్‌వోను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవళ్ల మురళి మాట్లాడుతూ వడ్డెర ఆరాధ్య దైవం ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. కర్ణాటక రాష్ట్రంతో పాటు దేశంలోని 12రాష్ట్రాల్లో వడ్డెరలు ఎస్సీ, ఎస్టీలుగా ఉన్నారని అయితే ఆంధ్ర రాష్ట్రంలో బీసీఏగా ఉన్న వడ్డెర్లకు సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఎస్సీల జాబితాలో చేర్చేందుకు జీవో నెంబర్ 173 తీసుకొచ్చిందని ఈ జీవోను అమలు చేయాలని కోరారు. వడ్డెర్ల సంక్షేమానికి సబ్సిడీ రుణాలు, పనిముట్లను పంపిణీ చేయాలన్నారు.

సీతమ్మ చెరువును ఆవులపల్లి రిజ్వాయర్‌గా మార్చి

పరిహా(సం)రం

- ప్రాజెక్టు సరే.. పరిహార మేదీ.?
- ఐదేళ్లుగా పైసా విదల్చని వైనం
- ప్రశ్నార్థకంగా నేతిగుట్టపల్లి ప్రాజెక్టు నిర్వాసితుల పరిస్థితి
- సాగు భూములు వదులుకొని ఏళ్ల తరబడి నిరీక్షణ
- అధికారుల చుట్టూ అన్నదాత ప్రదక్షిణలు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:

రైతే రాజు.. రైతే దేశానిక వెన్నెముక.. రైతు లేనిదే రాజ్యం లేదు.. ఇవీ వేదికలపై ఖద్దర్ చొక్కా నేతల ఊకదంపుడు ఉపన్యాశాలు. కట్టుకథలతో కాసేపు ఆకట్టుకొని ఆపై నమ్మబలికి మాయచేసి మాటలు చెప్పి రైతులను ఇట్టే మోసం చేయడం పరిపాటిగా మారిందనే చెప్పాలి. రైతు కష్టాన్ని తీర్చకపోగా సాగులో ఉన్న భూములను లొక్కొని పరిహారం కూడా చెల్లించక నిలువునా ముంచుతూ రైతు వెన్నువిరుస్తున్నారు. సాగునీరందిస్తాం.. భూముల్వీండి.. పరిహారం కూడా ఇస్తాం అని నమ్మబలికి వందలాది ఎకరాలు సేకరించిన నేతలు ప్రాజెక్టు పనులు ఆఖరు దశకు చేరుకున్నా.. పరిహారం చెల్లించడంలో మాత్రం మొండిచేయి చూపిస్తున్నారు. పుంగనూరు మండలం నేతిగుట్లపల్లి రిజర్వాయర్ నిర్వాసితులు పరిహారం కోసం అధికారులు, నేతల చుట్టూరా ప్రదిక్షణలు చేస్తున్నారు.

విలువైన సాగు భూములను కొల్పోయాం.. పరిహారం చెల్లించడంటూ రైతులు ప్రజా ప్రతినిధులు, అధికార్లలకు విన్నవించుకున్నా గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోయింది. మిన్నకుండిపోయిన రైతులు కుటమి ప్రభుత్వమైనా ఆదుకుటుందేమనని ఎదురు చూస్తున్నారు. తమ జరిగిన అన్యాయంపై స్పందించాలని కోరుతున్నారు. పుంగనూరు మండలం నేతిగుట్లపల్లి రిజర్వయర్ పేరిట ఏడు గ్రామాలు ముదివేడు, నేతిగుట్లపల్లి, ఆవులపల్లి, కమ్మపల్లి, ఆరట్లపల్లి, యర్రగుంట్లపల్లి, యర్రగుంట్లవారి ఇండ్లు, దిగువ చింతవారిపల్లి, పట్రపల్లి ప్రాంతాల రైతుల నుంచి 2021లో సుమారు 145కుటుంబాలకు చెందిన 972ఎకరాలను రిజర్వయర్‌కు ప్రభుత్వం తీసుకుంది. ఈ భూముల్లో కొబ్బరి, మామిడి చెట్లతో పాటు ఇతర పంటలు సాగు చేస్తున్నా భూములు తీసుకున్నారు. ప్రస్తుం 90శాతం ప్రాజెక్టు పనులు పూర్తివుతున్నా పైసా చెల్లించకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు కోసం భూ సేకరణ సందర్భంగా ఏకరాలకు లీజుపేరిట రూ.25వేలు, వ్యవసాయ కూలీలకు నెలకు రూ.500వందలు చెలిస్తామన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు తరువాత పట్టించుకోలేదు. 2021 ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు కొల్పోయిన రైతులు పరిహారం కోసం స్థానిక తాహాశీల్దార్, ప్రజా ప్రతినిధులు, ఆర్‌డిఒ ఇలా తమ ప్రాంతానికి వచ్చిన ప్రజాప్రతినిధినల్లా అడుతున్నా ఫలితం లేదు. భూములు పోయి పరిహారం అందక రైతు కుటుంబాలు విలవిలలాడుతున్నాయి.

సోమల మండలం ఆవులపల్లి రిజ్వయర్‌ను సీతమ్మ చెరువు ప్రాతంలో నిర్మించేందుకు రైతుల నుంచి 911ఎకరాలు

నేతిగుట్లపల్లి రిజ్వయర్

తీసుకోవడంతో 200మందికి పైగా రైతులు భూములు కొల్పాయారు. ఆ భూములు ప్రభుత్వ భూములంటూ 22ఏ క్రిందకు మార్చి ప్రభుత్వ భూములుగా మార్చేసి 900మంది నిర్వాసితులకు పైసా పరిహారం రాకుండా చేశారు. 200మంది రైతులు తాము సాగు చేస్తున్న భూములు కొల్పోయి వీధినపడ్డారు. 22ఏ ప్రభుత్వ భూమి అంటూ ఒక్క రూపాయి రైతులకు పరిహారం చెల్లించలేదు. చట్టవిర్ధుంగా సాగులో ఉన్న భూమిని ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా రిజ్వయర్ పేరుతో రైతులను మోసగించారు. గ్రీన్ ట్రిబినల్‌ను ఆశ్రయించడంతో తాత్కాలికంగా నిర్మాణ పనులు ఆపారు. ఆలానే ఇదే మండలంలో పొదలగుట్లపల్ల ప్రాజెక్టు నిర్వాసితుల్లో సదుం మండలానికి చెందిన నిర్వాసితులకు పరిహారం చెల్లించారు. సోమల మండల నిర్వాసితులకు ఎలాంటి పరిహారం చెల్లించలేదు. అక్కడి ఇచ్చి ఇక్కడ ఇవ్వకపోవడాన్ని రైతులు ప్రశ్నస్తున్నారు. ఇదే తరహాలో గత ప్రభుత్వ హయంలో ప్రాజెక్టులు, రిజ్వయర్ల పేరిట భూములు కోల్పొయిన రైతులకు పరిహారం అందక అల్లాడుతున్న రైతులను ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

పరిహారమిచ్చి ఆదుకోండి

- కలెక్టర్‌ను ఆశ్రయించిన నిర్వాసితులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పుంగనూరు మండలంలో నిర్మించిన నేతిగుట్లపల్లి రిజ్వయర్ నిర్మాణం కోసం భూముల్చి పరిహారం అందక అల్లాడుతున్న రైతులు, వ్యవసాయ కార్మిక సంఘం నేతృత్వంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఓబుల్‌రాజు మంగళవారం కలెక్టర్‌ను కలిసి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. కలెక్టర్ బాధిత రైతులతో దాదాపు అరగంటకు పైగా సమస్యను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబుల్‌రాజు మాట్లాడుతూ జిల్లాలోని పుంగనూరు, సోమల

కలెక్టర్‌కు విన్నవిస్తున్న నిర్వాసితులు

ఇలా అనేక ప్రాంతాల్లో భూముల్చిన రౌతులకు నష్టపరిహారం చెల్లించక పోవడంతో అల్లాడుతు న్నారని పరిహారం కోసం జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్వాసితుల సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

'అడవిపల్లి' పెండింగ్ పనులను పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: అసెంబ్లీలో ప్రనోత్తరాల సమయంలో ఉప సభాపతి రఘురామ కృష్ణరాజు సమక్షంలో అడవిపల్లి రిజర్వాయర్ పనులపై మంగళవారం ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ మంత్రి నిమ్మల రామానాయుడుని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 2019వరకు చంద్రబాబు ముఖ్యమంత్రిగా అడవిపల్లి రిజర్వాయర్‌ను అతి వేగంగా 80శాతం పనులు పూర్తి చేశారన్నారు. 2019-24 వరకు వైసిపి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిలిపి వేసిందన్నారు. దీనివల్ల చిత్తూరు నగరపాలక సంస్థ కోటి 20లక్షలు వడ్డీ కడుతోందని, 20శాతం పనులు పూర్తి కాకపోవడంతో నగరపాలక నిధులను కూడా వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అమృత్ పథకం ద్వారా అడవిపల్లి రిజర్వాయర్ పెండింగ్ పనులను పూర్తిచేస్తే చిత్తూరుకే కాకుండా జీడీ నెల్లూరు, పూతలపట్టుకు కూడా తాగునీరు అందే అవకాశం ఉందన్నారు. పెండింగ్ ప్రాజెక్టు పనులను త్వరితగతన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి నిమ్మల రామానాయుడు

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగన్‌మోహన్

సమాధానం ఇస్తూ ఈ ప్రాజెక్టు 100శాతం పూర్తి అయిందన్నారు. ప్రాజెక్టు చుట్టూ ఉన్న పెండింగ్ పనులను త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ఐదు నియోజకవర్గాల్లోని 17మండలాలకు 80,100 సాగు వ్యవసాయ భూములకు ఆయకట్టు నీరు అందుతుందన్నారు. కానీ ఈ రిజర్వాయర్‌కు నీరు హంద్రీనీవా ప్రాజెక్టు నుండే రావాల్సి ఉందని, గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో హంద్రీనీవా పనులు నిలిచిపోయిందన్నారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రస్తుత సీఎం చంద్రబాబు సుమారు 350కోట్లు కేటాయిసు న్నట్లు తెలిపారు. త్వరలోనే ఈ ప్రాజెక్టులను పూర్తి చేసి తాగునీటిని అందిస్తామన్నారు.

లక్ష్యాలను పూర్తి చేయండి: కలెక్టర్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: మండల స్థాయి హార్టికల్చర్ ఆఫీసర్లు ఈ వారంలోపు 50హెక్టాల కు తక్కువ కాకుండా రైతుల వాటాను చెల్లించేలా అవగాహన కల్పించేలా చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా బిందు, తుంపర్ల సేద్య పరికరాలు సబ్సిడీతో అందించే అంశమై ఆర్ఎస్‌కె ఇన్‌ఛార్జ్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 502 ఆర్ఎస్‌కెల పరిధిలో 27,723.46 హెక్టార్లకు గాను 27, 980మంది రైతుల రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. ఇందులో 10962.8హెక్టార్లలో 11918మంది రైతులకు సంబంధించి ప్రాథమిక తనికీ పూర్తి చేయడం జరిగిందన్నారు. 2860.74హెక్టార్లకు 3314మంది రైతులకు పరిపాలన అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 1287.1హెక్టార్లలో 1513మంది రైతులకు బిందు, తుంపర్ల సేద్య పరికరాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఇంకనూ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతుల్లో వారి నాన్ సబ్సిడీని జమ చేసేలా రైతులకు మండల స్థాయి అధికారులు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఉద్యానవన ఏపీఎంఐపి అధికారులు మధుసూదన్ రెడ్డి, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ చెక్ పవర్ పునరుద్ధరణ

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని ముదరంపల్లి పంచాయతీ సర్పంచ్ చెక్ పవర్‌ను కలెక్టర్ పునరు ద్ధిస్తూ ఆదేశాలు జారీ చేశారని స్థానిక సర్పంచ్ జి మంగమ్మ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొన్ని రోజుల క్రితం పంచాయతీలో నిర్మించిన అంగన్వాడీ భవనం బిల్లులు విషయమై సుష్మ కీర్తి, వేమారెడ్డికి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో కేసు ఉన్నందువల్ల వేమారెడ్డికి బిల్లులు చెల్లించక పోవ డంతో సర్పంచ్ చెక్ పవర్‌ను రద్దు చేశారు. ఇటీవలే వేమారెడ్డికు ఇవ్వవలసిన మొత్తం 1,74,789 రూపాయలను ఇవ్వడం జరిగింది అని తెలిపారు. పంచాయతీ ప్రజల వినతి మేరకు సర్పంచ్ జి మంగ మ్మకు చెక్ పవర్‌ను పునరుద్ధరిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు ఆమెకు అభినందనలు తెలిపారు.

ఎంపీడీవో ఆఫీస్ తనిఖీ

మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు:

మండల పరిషత్ కార్యాలయాన్ని జెడ్పి సీఈవో రవికుమార్ నాయుడు తనిఖీ చేశారు. మంగళవారం ఈ సందర్భంగా సింగల్ విండో పెండింగ్ ఓటర్లు ఆధార్, ఫోన్ నెంబర్ వివరాలు సేకరించాలని కార్యదర్సులను ఆదేశించారు. అలాగే అన్ని సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. సచివాలయ సిబ్బంది అన్ని సర్వేలు సకాలంలో పూర్తి చేయాలి అన్నారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ రవికుమార్, ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి, కార్యదర్సులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జెడ్పీ సీఈవో రవినాయుడు ఆకస్మిత తనిఖీ నిర్వహించారు. రికార్డులు పరిశీలించారు, ప్రభుత్వ పథకాలు అమలు తీరును ఎంపీడీవో ఈవోపీఆర్డి, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించారు. కార్యక్రమంలో డివిజనల్ అధికారి రవి, ఎంపీడీవో మోహన మురళి, విస్తరణాధికారి కోదండరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, డిసిసిబి సీఈవో రాజారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ట్యాంకు ఇలా..

పీహెచ్‌సీ పరిసరాలు ఇలా..

పీహెచ్‌సీలో బోరు ఇలా..

నిండ్ర పీహెచ్‌సీకి అనారోగ్యం

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ అరోగ్యం అంటూ నిత్యం ప్రచారం చేసే వైద్యాధికారులు తమ పీహెచ్‌సీలో మాత్రం శుభ్రంగా ఉంచుకోరు. నిండ్ర పీహెచ్‌సీకి అడుగు పెట్టామంటే అడవిని తలపిస్తుంది. తాగునీటి ట్యాంక్ చుట్టు పాచ్చి పట్టి క్రిమికీటకాలు దర్శనమిస్తున్నాయి. వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లితే అక్కడ దోమ కాటు కొత్త రోగులు వాస్తున్నాయి.

- అడవిని తలపిస్తున్న పీహెచ్‌సీ
- పాచిపట్టిన తాగునీటి ట్యాంక్
- అపరిశుభ్రంగా ఆవరణం
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-విజయపురం(నగరి): నిండ్ర మండల పీహెచ్‌సీ ఆధ్వానంగా ఉంది. ఎక్కడ చూసినా పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. నిండ్ర మండలంలో మొత్తం 25 పంచాయతీ, 120కిపైగా గ్రామాలు ఉంది. ఈ గ్రామానికి చెందిన ప్రజలు ఆనారోగ్యానికి గురైతే నిండ్ర పీహెచ్‌సీకి రావల్సిందే. నిత్యం 100మందికి పైగా రోగులు ఆసుత్రికి వస్తుంటారు. అయితే ఆసుపత్రి చుట్టు పిచ్చి మొక్కలు చూస్తుంటే అసలు ఇది ఆసుపత్రా.. లేదా అడవా అన్న సందేహం వస్తుంది. ఎక్కడ చూసినా పిచ్చి మొక్కలు దర్శనవిస్తూ, అడవిని తలపిస్తున్నాయని రోగులు వాపోతున్నారు. ఎక్కడ నుంచి విషసర్పాలు వస్తుందో కూడా తెలియడం లేదు.

పారిశుద్ధ్యం ఆధ్వానం..

నిండ్ర పీహెచ్‌సీకి వెళ్లితే రోగాలు పోతాయో లేదో తెలియదు గాని అక్కడ అర్థ గంట వేచి ఉంటే దోమకాటుకు కొత్త రోగాలు రావటం ఖాయమని అక్కడికి వచ్చే రోగులు అంటున్నారు. పగటి పూట దోమ కాటు వేస్తే డెంగ్యూ, మలేరియా వస్తుందని డాక్టర్లే సలహాలు ఇస్తున్నారు. మరి పీహెచ్‌సీ చుట్టు పరిశుద్ధ్య లోపం ఉండటంతో దోమలు ఎక్కువుగా ఉందని, వాటిని నివరించడంలో అధికారులు విఫలమైయ్యారని రోగులు ఆరోపిస్తున్నారు.

పాచి పట్టిన ట్యాంక్..

ఆసుపత్రి పరిసర ప్రాంతంలో ఉన్న ట్యాంక్ పాచి పట్టి ఆధ్వానంగా ఉంది. అంతే కాకుండ నీటిలో లార్వాలు ఎక్కువుగా ఉంది. వాటిని చూసినా.. తాగినా ఆనారోగ్యం రావటం ఖామని రోగులు అంటున్నారు. ఆసుపత్రిలో సిబ్బంది సైతం రోగులను సరైన వైద్య సేవలు అందించడం లేదన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటికైన జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నిండ్ర పీహెచ్‌సీ

చెంగమ్మకు నివాళి

నివాళులర్పిస్తున్న చల్లా రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-రొంపిచర్ల: మండలంలోని చిచ్చిలివారి పల్లి గ్రామానికి చెందిన ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి తల్లి చెంగమ్మ(95) సోమవారం మరణించారు. విషయం తెలుసుకున్న టీడీపీ పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆ గ్రామానికి చేరుకొని చెంగమ్మ భౌతికకాయానికి నివాళులర్పించారు. ఎంపీపీ పురుషోత్తం రెడ్డిని పరామర్శించారు. రామచంద్రారెడ్డి వెంట వెంట టిడిపి మండల అధ్యక్షులు, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల రమణ, నాయకులు మదన్మోహన్ రెడ్డి, ఓబులేశ్వర్ రెడ్డి, రవి నాయుడు, మదన్మోహన్, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సహాయపడాలని భక్తుల వేడుకోలు

- స్పందించిన మంత్రి లోకేష్

కేరళలో చిక్కుకున్న గొడుగుచింత వాసులు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని గొడుగు చింత గ్రామానికి చెందిన కొంతమంది అయ్యప్ప భక్తులు శబరిమలైకు బయలుదేరి వెళ్లారు. మార్గమధ్యలో రోడ్డు ప్రమాదంలో వీరు వెళుతున్న వాహనం చిక్కుకుంది. అయితే ఆ భక్తులకు కేరళ పోలీసులు సహకరించడం లేదని జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులు కల్పించుకొని సహాయం అందించాలని సోషల్ మీడియాలో ఆ భక్తులు పోస్టులు పెట్టారు. విషయాన్ని తెలుసుకున్న మంత్రి లోకేష్ ఆ భక్తులను ఎలాగైనా రప్పిస్తామని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

అవగాహన కల్పిస్తున్న డాక్టర్ పవన్

ప్రజాశక్తి-చౌడేపల్లి: వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత అవసరమని వైద్యాధికారి డాక్టర్ పవన్ అన్నారు. మంగళవారం మండలం లోని పంచాయతీ కేంద్రం పుదీపట్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అంటువ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. వర్షాకాలం లో వ్యాప్తి చెందే రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఉన్నత పాఠశాలలోని వంట గదులను సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. ప్రధానోపాధ్యాయు రాలు పద్మజ, ఎంపీహెచ్ఈవో హరి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాలు

అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి-కుప్పం టౌన్: కుప్పం డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీనెక్స్ టెక్నాలజీ పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు. వారు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో నలుగురు మంది కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉద్యోగులుగా ఎంపికైనట్టు కళాశాల ఉపాధ్యక్షులు సాగర్ రాజు తెలిపారు. ఉద్యోగులుగా ఎంపికైన వారికి సంవత్సరానికి 10లక్షల రూపాయల వేతనం చెల్లించడానికి పరిశ్రమ ప్రతినిధులు అంగీకరించడం జరిగిందన్నారు. ఉద్యోగులుగా నియమితులైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల బృందం అభినందించారు.

బైక్ చోరీ కేసులో వ్యక్తికి జైలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ద్విచక్ర వాహనం చోరీకి పాల్పడ్డ వ్యక్తికి ఆరు నెలలు జైలు శిక్ష పడినట్టు సీఐ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని గత ఒక సంవత్సరపు మునుపు జరిగిన రెండు ద్విచక్ర వాహనాల చోరీలో యాదమరి మండల కినాటంపల్లి పోస్ట్ గుట్టకిందపల్లి గ్రామానికి చెందిన గోవిందరాజులు రెండు ద్విచక్ర వాహనాలు చోరీ చేసి గతంలో పట్టుబడ్డారు. కేసు నమోదు చేసి కోర్టుకు తరలించగా మంగళవారం జరిగిన ఏపీపీ ఉమాదేవి విచారణలో ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి ఉమాదేవి ఇచ్చిన తీర్పు మేరకు అతనిపై ఉన్న చోరీ కేసులో ఆరు నెలలు జైలు శిక్ష విధించి తీర్పును వెల్లడించినట్టు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి కోర్టు కానిస్టేబుల్ శ్యామ్ రాజ్ సమయానికి కోర్టుకు సాక్షులను సమర్పించి చోరీ చేసిన నిందితునికి శిక్ష పడే విధంగా సహకరించారని అభినందనలు తెలిపారు.

ఆధార్ కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-పలమనేరు: మున్సిపాలిటీ పరిధిలోని గంటాఊరు రాజీవ్ గాంధీ నగర్ పాతపేట సచివాలయాలలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలను మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణా రెడ్డి తనిఖీ చేశారు. మేనేజర్ ఖాదర్ బాషా పర్యవేక్షించి, విద్యార్థులకు ఇస్తున్నటు వంటి అపార్ కార్డుల గురించి పరిశీలించి, ఆధార్ నమోదు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.



నగరి ఎంపీడీవో కార్యాలయంలో ఇలా

ఛీ.. కంపు కంపు!

- నగరి ఎంపీడీవో కార్యాలయంలో దుర్వాసన
- అధ్వానంగా పారిశుధ్య నిర్వహణ
- కంపు కొడుతున్న మరుగుదొడ్లు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-విజయపురం(నగరి):

గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, మెరుగైన పారిశుధ్యం నిర్వహణ ఆ అధికారులు చేపట్టాల్సిన ప్రథమ కర్తవ్యం. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాల్సింది వారే. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత, జీవన విధానంపై ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది. అలాంటి అధికారులు స్వయాన వారు రోజువారి కార్యకలాపాలు నిర్వహిస్తున్న కార్యాలయాన్నే అపరిశుభ్రంగా, దోమల ఆవాసాలకు కేంద్రంగా మార్చేశారు. కనీస పారిశుధ్య నిర్వహణ లేకపోయింది. కార్యాలయంలో దుర్వాసన వెదజల్లుతోంది. మరుగుదొడ్లు శుభ్రతకు నోచుకోక కంపు కొడుతున్నాయి.

ఇబ్బంది పడుతున్న ప్రజలు, ప్రజాప్రతినిధులు

ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శిస్తున్న ప్రజలు, ప్రజా ప్రతినిధులు అక్కడి పరిస్థితిని చూసి అధికారుల తీరుపై దుమ్మెత్తిపోస్తున్నారు. వివిధ రకాల అర్జీలతో కార్యాలయానికి విచ్చేస్తున్న ప్రజలు, వివిధ పనులపై కార్యాలయానికి వస్తున్న ప్రజాప్రతినిధులు దుర్వాసనను భరించలేక ముక్కులు మూసుకోవాల్సిన పరిస్థితి. ఇంత అపరిశుభ్రంగా ఉన్నా అధికారులు ఎలా ఉంటున్నారని పలువు విస్తుపోతున్నారు. కార్యాలయాన్నే ఇంత అధ్వానంగా ఉంచుకుంటారా అని అధికారులు, సిబ్బంది తీరును తప్పుబడుతున్నారు.

వాడకంలో లేని మరుగుదొడ్డి

నగరి ఎంపీడీఓ కార్యాలయంలో మరుగుదొడ్లు వాడకంలో లేదు. సరైన నిర్వహణ లేకపోవడంతో మండల కేంద్రానికి వచ్చే అర్జీదారులు, సర్పంచులు, ఎంపీటీసీలు కార్యాలయం వెనుకన మూత్ర విసర్జన చేస్తున్నారు. ఉన్నతాధికారులు పదేపదే మరుగుదొడ్డి, పారిశుధ్యంపై మెరుగుపరచాలని చెప్తున్నా.. నగరి మండల కార్యాలయ అధికారులకు మాత్రం అవేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. మరుగుదొడ్లు ఉన్న చోట నీరు రావడం లేదు. మారో చోట వృథాగా నీరు పోతున్నాయి. అధికారులే పారిశుధ్యం మెరుగుపరచకపోవడం చర్చనీయంశంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మరుగుదొడ్డి వాడకంలో తేవాలని మండల వాసులు కోరుతున్నారు.

దాతల సేవలు మరువలేనివి

- సిడిపివో వాణి శ్రీదేవి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: దాతలు సేవలు మరవలేనిదని సిడిపిఓ వాణిశ్రీ దేవి అన్నారు. మంగళవారం మండలంలోని కోదల మడుగు కీరమంద గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో బంగారుపాళ్యం మండల క్రెడిట్ ఆక్సిక్ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్ జ్ఞాన శేఖర్ ఆధ్వర్యంలో అంగన్వాడి విద్యార్థులకు కుర్చీలు వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామాలైనటు వంటి గ్రామాల్లో విద్యార్థులకు కుర్చీలు ఇవ్వడం చాలా సంతోషదాయకమన్నారు. అంగన్వాడీ

కేంద్రంలోని విద్యార్థులు ఈ కుర్చీలను ఉపయోగించుకుని కార్పొరేట్ ఫ్రీ స్కూల్‌గా తయారు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఎం వెంకటేశులు, మనుమంతయ్య, సూపర్వైజర్ జయశ్రీ, రెడ్డికళ్యాణి, కార్యకర్త లక్ష్మీ రాధిక, శివరాణి పలువురు పాల్గొన్నారు.

రహదారి నియమాలకు నీళ్లు

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు
- వెంటనే స్పందించిన పోలీసులు

ప్రజాశక్తి-కుప్పం టౌన్: కుప్పం పట్టణంలో కొందరు వాహనదారులు రహదారి నియమాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారి నిర్లక్ష్యం తక్కిన ప్రయాణికుల పాలిట ఇబ్బందికరంగా మారుతోందని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. పట్టణానికే తలమానికమైన నేతాజీ రోడ్డు, గాంధీ విగ్రహం కూడలి వద్ద మంగళవారం సంధ్యా సమయంలో రోడ్డు ప్రక్కన ఒక కారు ఆగి ఉండడంతో పలు వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. సుమారు గంటసేపు రోడ్డు పక్కనే కారు ఆగి ఉన్నట్టు స్థానిక వ్యాపారస్తులు, ప్రయాణికుల ద్వారా తెలిసింది. సమాచారం అందుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్ ఘటనా స్థలానికి చేరుకుని, వాహన యజమానిని గుర్తించి, అతనిని వాహనం వద్దకు రప్పించారు.

రాకపోకలకు ఇబ్బందిగా రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న కారు

వాహన యజమాని వృత్తిరీత్యా వైద్యునిగా గుర్తించిన సీఐ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ, విద్యావంతులై ఉండి సాటి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మసులుకుంటూ, రోడ్డు పక్కన వాహనం ఎలా ఆపుతారంటూ సిఐ ప్రశ్నించారు. అంతేగాక ప్రజలకు ఇబ్బందికరంగా వాహనాన్ని ఆపిన వైద్యునికి జరిమానా విధించినట్టు సిఐ తెలిపారు.

పారిశుధ్యం మెరుగు పడితేనే ఆరోగ్యం

-ఎంపీడివో చంద్రమౌళి

ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రతి గ్రామంలో పారిశుధ్యం బాగుంటే ప్రజలంతా ఆరోగ్యకారంగా ఉంటారని ఎంపీడివో చంద్రమౌళి అన్నారు. మంగళవారం సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా సిడి కండిగా, డిఎం పురం పంచాయతిలలో పర్యవేక్షించారు. అయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బందికి అధికారులు ప్రజలు పూర్తి సహకారం అందిచలని పిలుపునిచ్చారు. చెత్త చెదారంగా గ్రీన్ అంబాసిడర్లు వచ్చినప్పుడు వారికి అందిచలన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య కారంగా ఉండాలంటే పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

పారిశుధ్య కార్యక్రమన్ని పరిశీలిస్తున్న ఎంపీడివో

పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఈవోపిర్డి నగరత్నం, కార్యదర్శి గోపి, మండల కోర్డినేటర్ ఏకంబరం,సర్పంచ్ ఎం మంగమ్మ, తులసి కుమారి, ఏఎన్ఎంలు, మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

షర్మిలను కలిసిన మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ఐరాల: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షర్మిలని పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, నూతనంగా పూతలపట్టు నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియమితులైన సందర్భంగా మంగళవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో షర్మిల రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

తొలగించిన ఆయమ్మలను విధుల్లోకి చేర్చుకోవాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయమ్మలను ఎలాంటి కారణం లేకుండా విధుల నుంచి తొలగించడం సరైనది కాదని రాష్ట్ర అధ్యక్షురాలు జయ కుమారి ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు అన్నారు. మంగళవారం విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని కోదలమడుగు ప్రాథమికోన్నత పాఠశాల గత 5సంవత్సరాలుగా పనిచేస్తున్న దళిత ఆయమ్మ పుంగోడిని అక్రమంగా నిలిపివేయడం అన్యాయం అన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు దాసరి చంద్ర, రఘు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

పెద్ద బాలశిక్ష పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని అని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు, తెలుగు సాహిత్య, సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసి మాస పత్రికా సంపాదకులు, ఉపాధ్యాయులు తులసీనాథం నాయుడు 300 పెద్దబాలశిక్ష పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో



ఉపాధ్యాంలు చైతన్య, శశికుమార్, హెచ్ఎం రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

అల్లుకున్న తీగలు..
పొంచి ఉన్న ప్రమాదం

- పట్టించుకోని అధికారులు

విద్యుత్ స్తంభానికి దట్టంగా అల్లుకుని ఉన్న తీగలు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని చిత్తూరుకు వెళ్లే జాతీయ రహదారిలో ఓ విద్యుత్ స్తంభానికి నిలువెత్తునా తీగలు అల్లుకొని ఉన్నాయి. దీంతో విద్యుత్‌కు అంతరాయంతో పాటు ప్రమాదం కూడా పొంచి ఉందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పక్కనే పాఠశాల కూడా ఉంది. అసలే వర్షాకాలం అటు వెళ్తే కరెంట్ షాక్ కొడితే ఏంటి పరిస్థితి అని స్థానికులంటున్నారు. రోజూ ఇదే దారిలో విద్యుత్ శాఖ అధికారులు వెళుతున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులంటున్నారు. సంబంధిత అధికారులు ఇకనైనా నిర్లక్ష్యం వీడి కరెంటు స్తంభానికి ఉన్న చెట్టు తీగలను తొలగించాలని పలువురు కోరుకుంటున్నారు.

తెగబడుతున్న ఇసుక తోడేళ్లు

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు నియోజకవర్గంలో ప్రభుత్వ అదేశాలు అమలు కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. పేద ప్రజల కోసం సీఎం ఉచిత ఇసుక పాలసీని ప్రవేశపెట్టి యంత్రాలతో ఇసుక తవ్వకూడదని నిషేధం విధించారు. అయితే నియోజకవర్గంలో యథేచ్ఛగా పట్టపగలే జేసీబీలతో కౌండిన్య నదిలో చెక్ డ్యాముల వద్ద దర్జాగా ఇసుక తవ్వేస్తున్నారు. అందిన కాడికి ఇసుకను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇవన్నీ తెలిసినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

బంగారమ్మకు ప్రత్యేక అభిషేకాలు

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరం గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు వేపాకు చేతిలో పట్టుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మహిళా భక్తులు పొంగుల్లో పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల సమావేశాన్ని విజయవంతం చేయండి

ప్రజాశక్తి-కుప్పం టౌన్: కుప్పం పట్టణంలో జరగబోవు మాజీ సైనిక ఉద్యోగుల సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ సైనిక ఉద్యోగుల సంఘం కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు రవిచంద్ర కోరారు. నియోజకవర్గ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై గురువారం ఉదయం 9గంటలకు పట్టణంలోని ఎన్జీవో హోంలో సమావేశం నిర్వహించనున్నామన్నారు. ఈ సమావేశానికి చిత్తూరు జిల్లా సైనిక్ బోర్డు అధికారులు హాజరుకానున్నట్టు తెలిపారు. సమావేశానికి వచ్చేవారు డిశ్చార్జ్ బుక్కు, పిపిఓ, ఐడెంటి కార్డు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, మూడు ఫోటోలు తీసుకురావాలని సూచించారు.

అధికార బలంతో స్థలాన్ని ఆక్రమించారు..

మీడియా ఎదుట బాధితుల ఆవేదన

ప్రజాశక్తి-కుప్పం రూరల్: అధికార బలంతో తమకు చెందిన ఇంటి స్థలాన్ని టిడిపి నాయకులు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని కుప్పం మండలం పెద్దబంగారు నత్తం గ్రామానికి చెందిన అమావాస్య, మునిరాజు అను సోదరులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం విలేకరుల ఎదుట వారి ఆవేదనను వెల్లడించారు. దళిత వర్గానికి చెందిన అమావాస్య, మునిరాజులు పెద్దబంగారునత్తంలో కాపురమున్నామని, వారికి సొంత ఇల్లు లేని కారణంగా 1997 వ సంవత్సరంలో ప్రభుత్వం కొంత స్థలాన్ని కేటాయించిందన్నారు. ఈ స్థలంలో పూరి గుడిసె నిర్మించుకుని ఇంతకాలం జీవనం సాగించామన్నారు. అనంతరం పిల్లలు పెరిగి పెద్దవారు కావడం, జీవనోపాధికి స్థానికంగా అవకాశాలు లేకపోవడంతో కూలి పనుల నిమిత్తం బెంగళూరు నగరానికి వలస పోయామని తెలిపారు. బెంగళూరులో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ, వీలు పడ్డప్పుడు గ్రామానికి వచ్చి వెళ్లే వారమని, ఈ క్రమంలో తమ ఆధీనంలో ఉన్న పూరి గుడిసెను అదే గ్రామానికి చెందిన టీడీపీ

పాత్రికేయులతో మాట్లాడుతున్న బాధితులు

నాయకులు గుడిసెను కూల్చివేసి, స్థలాన్ని ఆక్రమించుకుని, వారు నిర్మాణం ప్రారంభించారని, ప్రశ్నించిన తమపై దాడులకు దిగుతూ, మీకు చేతనైంది చేసుకోండి అంటూ బెదిరింపు ధోరణిలో ప్రవర్తిస్తున్నారని తెలిపారు. ఈ విషయమై కుప్పం పోలీసులను, మండల తహశీల్దార్‌ను కలిసి తమగోడు విన్నవించు కున్నామన్నారు. అయినా ఫలితం లేకపోయిందని, అధికారులు సైతం అక్రమార్కులకే అండగా నిలవడంతో ఏమి చేయాలో తోచని పరిస్థితులలో న్యాయం కోసం మీడియాను ఆశ్రయించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తమ ఫిర్యాదును విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరి ప్రార్థిస్తున్నారు.

విద్యా ప్రమాణాలు పెంచడమే లక్ష్యం: ఎంఈవో

ప్రజాశక్తి-పలమనేరు: ప్రాథమిక స్థాయిలో విద్యా ప్రమాణాలు పెంచడమే లక్ష్యం అని ఎంఈవో లీలారాణి అన్నారు. మంగళవారం పలమనేరు ప్రభుత్వ పాఠశాల, ఉర్దూ పాఠశాలలో ప్రైమరీ లెవెల్ సబ్జెక్టు వైస్‌గా ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు, షంషేర్, ఆర్పీలు మునాఫ్, రజాక్, షమీముల్లా ఖాన్, సిఆర్‌యంటి గీతా హాజరైయ్యారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈవో

గోకులం షెడ్ల నిర్మాణంపై సమీక్ష

ప్రజాశక్తి-సదుం:

మండలంలో గోకులం షెడ్లుకు దరఖాస్తులు చేసుకున్న పాడి రైతులతో మంగళవారం సదుం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శ్రీనివాసులు, సదుం పశువైద్యాధికారి ప్రదీప్ ఆధ్వర్యంలో సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస నాయుడు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ మండల పరిధిలో 63గోకులం షెడ్ల నిర్మాణాలకు అనుమతులు వచ్చాయని, ఇందులో ఇప్పటికే 35 షెడ్ల నిర్మాణం పనులను రైతులు మొదలు పెట్టారని ఆయన తెలిపారు. మిగిలిన షెడ్ల నిర్మాణానికి మార్కింగ్ ఇచ్చామని ఆయన తెలిపారు. గోకుల షెడ్ల నిర్మాణంలో 10శాతం రైతుల వాటా కాగా, 90శాతం ఎన్ఆర్ఈజీఎస్ వాటా ఉంటుందని ఆయన తెలిపారు. 2025 జనవరి 15లోపు మొత్తం గోకుల షెడ్ల నిర్మాణం పనులు పూర్తి అయ్యే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో సదుం, సోమల, పులిచెర్ల, రొంపి చెర్ల మండలాల పశువర్ధక శాఖ డాక్టర్లు ప్రదీప్, చందన ప్రియ, తబ్రేజ్ బాషా, మునిచంద్ర, శ్రీహరి, శ్రీధర్ సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

తవణంపల్లి: మండలంలో వివిధ గ్రామాల్లో మంజూరైన గోకులం షెడ్లును వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని రైతులకు అధికారులు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ఉపాధి హామీ, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి రైతు గోకులం షెడ్లు నిర్మాణాలను వెంటనే పనులు మొదలు పెట్టి డిసెంబర్ 15తేది లోపు పూర్తి చేయాలని జేఈ రమణ వివరించారు. కార్యక్రమంలో ఎంపిడివో రెడ్డిబాబు, డాక్టర్ ప్రభాకర్, డీడీ ఆరిఫ్, ఏడీ పద్మావతి, లావణ్య, ఏపీఓ లలిత, జేఈ వెంకటరమణ, పాడి రైతులు పాల్గొన్నారు.

బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఫిర్యాదు

ప్రజాశక్తి-పలమనేరు: పట్టణంలో యూట్యూబ్ ఛానల్స్ పేరుతో తరచూ బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్నారని ఆర్ఎంపీలు, పీఎంపీలు డీఎస్పీ ప్రభాకర్‌కు ఫిర్యాదు చేశారు. కరోనా సమయంలో మానవతా దృక్పథంతో వైద్యం అందిస్తున్న వీడియోలను తీసిపెట్టుకొని మాపై దుష్ప్రచారం చేసి యూట్యూబ్లో పెట్టి మమ్మల్ని బ్లాక్మెయిల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై డీఎస్పీకి ఫిర్యాదు చేసామని విలేకరులకు తెలిపారు. ఈ విషయంగా డీఎస్పీ మీడియాతో మాట్లాడుతూ ఫిర్యాదుపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- ఎస్ఐ స్వర్ణ తేజ

ప్రజాశక్తి-వికోట: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని దానికి తగ్గట్టు ప్రణాళిక బద్ధంగా వనరులను సద్వినియోగం చేసుకోవాలని పలమనేరు ఎస్ఐ స్వర్ణ తేజ తెలిపారు. వి కోట శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం వివిధ రంగాలలో సేవ చేస్తున్న మహిళలను గుర్తించి వారిని సన్మానించారు. ముఖ్య అతిథిగా ఎస్ఐ స్వర్ణ తేజ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నేడు విద్యార్థులు సెల్ ఫోన్ల మాయలో పడి చదువును అశ్రద్ధ చేస్తున్నారని, అలా కాకుండా ఒక దశదిశ ఏర్పాటు చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మమ్మ, కళాభారతి అధ్యక్షులు రఘుపతి, డాక్టర్ ఉదయ్ కిరణ్, డాక్టర్ హరిత, బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నళినీ, భార్గవి, సివి బిందు మహిళా పోలీసు సుభద్ర, శాంతి, గ్రంథాలయ సిబ్బంది మొహ్మద్ వాహాబ్ పాల్గొన్నారు.

వెదురుకుప్పం: డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బుక్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద ఆవిష్కరించారు. వివిధ రంగాలకు చెందిన పుస్తకాలు ప్రదర్శనలో ఉంచారు. కార్యక్రమంలో లైబ్రరీ సైన్స్ డిపార్ట్మెంట్ లెక్చరర్ బి.సతీష్ కుమార్, లెక్చరర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఏ.సీ.భరణినాథ్ రెడ్డి, ఐక్యుఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సదుం: 57వ జాతీయ గ్రంథాలయ "వారోత్సవాలు" సందర్భంగా గొంగివారిపల్లి, నడిగడ్డ పుస్తక నిక్షిప్త కేంద్రాలలో మంగళవారం "వారోత్సవ కార్యక్రమాలు" నిర్వహించారు. ఈ సందర్భంగా గొంగివారిపల్లి పుస్తక నిక్షిప్త నిర్వాహకులు బాలాజీ, నడిగడ్డ పుస్తక నిక్షిప్త నిర్వాహకులు వెంకటరమణారెడ్డి ఆయా గ్రామాల పరిధిలోని ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయాల పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గొంగివారిపల్లి, నడిగడ్డ ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరళ, హేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

వి కోట

పూతలపట్టు: మహిళలు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఈవోపీఆర్డీ శ్రీనివాస్ కోరారు. 75వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మహిళా సాధికారతపై చర్చ కార్యక్రమం నిర్వహించారు . మహిళలు సమాజంలో ఏ విధంగా ఉన్నత స్థాయిలో ఉండాలో వివరించారు. సమాజాన్ని చదవాలన్నా..సమాజం నుండి చాలా నేర్చుకోవాలన్నా.. విజ్ఞానాన్ని పెంపొందించుకోనా పుస్తకాలు చదవాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని కృష్ణవేణి , మాధవి, లత తదితర ఉపాధ్యాయినీలను గ్రంధాల అధికారి రవీంద్రబాబు ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు వీల్స్, పద్యాల పోటీలు నిర్వహించారు.

పూతలపట్టు